01ATP14F_01ATP14F.qxd 14-01-2026 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 15 జనవరి 2026 పేజీలు : 04

సనాతన సాంప్రదాయాలు ప్రతిభింబించిన
సంక్రాంతి సంబరాలు

- మంత్రి సవిత ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు - ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వందలాది మంది మహిళలు
- కూటమి పాలనతో ప్రజలు ఆనందంగా ఉండడంతో జగన్ అసూయ పడుతున్నాడు బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత

సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న మంత్రి సవిత, ఎస్పీ సతీష్ కుమార్ ,ఎద్దుల బండి తోలుతున్న మంత్రి సవిత

పెనుకొండ జనవరి 14 (ప్రభాతవార్త) సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆనందంతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారని, అయితే ప్రజలు ఆనందంగా ఉండడంతో జగన్ అసూయ పడుతున్నాడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, అమలవుతున్న సంక్షేమాన్ని చూసి జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని, ఈ భోగి నుంచైనా ఆయన బుద్ధి మారాలని ఆకాంక్షించారు. బుధవారం పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆర్డీవో ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఎద్దుల బండ్ల పోటీలు,ముగ్గుల పోటీలను,ఇతర క్రీడలను మంత్రి వీక్షించారు.ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. కుటుంబసభ్యుల నడుమ సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. పంటచేతికొచ్చిన సమయమని, రైతులు ఉత్సాహంతో సంక్రాంతిని జరుపుకుంటున్నారని అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమ,అభివృద్ధి పాలనతో మిగతా 3 లో...

నిప్పును చెదలు తినలేదు!

తినాలనుకుంటే మసి కావడం ఖాయం
చంద్రబాబు సచ్చీలుడు- కాలవ ప్రకటన

కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం జనవరి 14 ప్రభాతవార్త

నిప్పును తినేయాలకుంటే దాని వేడికి చెదలు మసి కావడం ఖాయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో చంద్రబాబు నాయుడుపై నాటి వైకాపా ప్రభుత్వం కక్షసాధింపు తో పెట్టిన అక్రమ కేసును నేడు కోర్టు కొట్టివేయడం చాలా ఆనందంగా ఉందని ఓ ప్రకటనలో వెల్లడించారు. అయిదు దశాబ్దాల నిష్కళంక ప్రజానాయకుడికి అవినీతి మరకలంటించాలనుకోవడం కూడా అవివేకమన్నారు. చంద్రబాబు విషయంలో సరిగ్గా అదే జరిగిందని, జగన్ రెడ్డి చేసిన రాజకీయ కుట్ర ఆలస్యంగానైనా బద్దలైందన్నారు. అవినీతి మడుగులో నిండా మునిగిన జగన్ రెడ్డి ఆ బురదను చంద్రబాబుకు అంటించాలనుకున్నాడని విమర్శించారు. ప్రాథమిక సాక్ష్యాధా రాలు కూడా లేని స్కిల్ డెవలప్ మెంట్ కేసును బాబు మెడకు చుట్టాలనుకోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. అందులో 37వ నింది తుడిగా ఆయన్ను చేర్చి నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేయించారని నాటి సంఘటనను గుర్తుచేశారు. పోలీసు అధికారి రూపంలో సదరు అరెస్టుకు దర్శకత్వం వహించిన జగన్ భక్తుడు ఐ.జి. రఘురామిరెడ్డి అరెస్టు సమయంలో అడుగడుగునా నిబంధనలకు పాతరేశారని వివరించారు. ఎన్.ఎస్.జి. రక్షణ కలిగి ఏడు పదుల వయసున్న చంద్రబాబు గారిని అరెస్టు చేయడానికి అర్ధరాత్రి తరువాత ఆయన విడిదికి వచ్చి ఉదయం దాకా హంగామా సృష్టించారని ఆందోళన వ్యక్తపరిచారు. సదరు అధికారి రాజకీయ కక్ష తీర్చుకోడానికి జగన్ ప్రయోగించిన ఒక దుష్టశక్తిలా ఆరోజు అగుపించారన్నారు. అక్కడ ఐ.జి. నిర్వాకాన్ని ఎండగడుతూ రాత్రంతా తాను నిలబడే మిగతా 3 లో...

భోగివేడుకల్లో మంత్రి సత్యకుమార్,పరిటాలశ్రీరామ్, చిలకం

- ఆటలపోటీలను పర్యవేక్షించిన మంత్రి, శ్రీరామ్,చిలకం - ధర్మవరంలో సంబరాల సంక్రాంతి

భోగిమంటలను వెలిగిస్తున్న మంత్రి సత్యకుమార్యాదవ్, కూటమినాయకులు, ఎడ్లబండిని తోలుతున్న మంత్రిసత్యకుమార్

ధర్మవరంటౌన్, జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో సంక్రాంతిసం బరాలు ఘనంగా జరిగాయి.ఈ సంబరాలకు మంత్రి సత్యకుమార్యాదవ్ ఆయన సతీమణితో కలిసి కాలేజ్ సర్కిల్ నుండి ఎద్దులబండిపై క్రీడామైదానానికి చేరుకుని అక్కడ ఏర్పాటుచేసిన శ్రీవిఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భోగిమంటలు వెలిగించారు. ఈ సంక్రాంతి సంబరాల్లోనియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డిలు, ఎస్పీ దంపతులతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ హరి దాసు గంగిరెద్దు ప్రదర్శనలు, గ్రామీణకు టీరాలు, పాల పొంగులు, నవధాన్యాల ప్రదర్శన, కీలు గుర్రాలు, గురవయ్యలు, ఉరుములు వంటి సంప్రదాయాల కళారూపాలను ఆసక్తిగా తిలకించారు. తోలు బొమ్మలాట, కబడ్డీ, సోలార్, అగ్రి కల్చర్ పరిశీలించారు. కీలు గుర్రాలు, గురవయ్యలు, ఉరుముల కళాకారులతో కలిసి మంత్రిస్వయంగా నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా మిగతా 3 లో...

కబడ్డీ క్రీడాకారులతో మంత్రి, పరిటాలశ్రీరామ్, చిలకం

కత్తులు కట్టకుండా కోడి పందేలు

- మరిచిపోతున్న సాంప్రదాయాలకు జీవం పోస్తున్నారు
- నియోజకవర్గంలో మొట్టమొదటి సారి సంక్రాంతి సంబరాలు జరపడం సంతోషంగా ఉంది
- పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ చీరల పంపిణీ - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల

విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ముగ్గులను పరిశీలిస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల

అగళి, జనవరి 14 ప్రభాతవార్త

మరిచి పోతున్న సాంప్రదాయాలకు అగళి మండలంలో మహిళలు, రైతులు జీవం పోస్తున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అన్నారు. గత 30 ఏళ్లుగా మడకశిర నియోజకవర్గంలో ఎప్పుడు సంక్రాంతి సంబరాలు జరగలేదని, ప్రప్రథమంగా మండల కేంద్రమైన అగళిలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మహిళలు ముగ్గుల పోటీల్లో పోటీ పడి ముగ్గులు వేశారని తెలిపారు. దీంతోపాటు కత్తులు కట్టకుండా కోళ్ల పందెలు నిర్వహించడం, ఆవులు, ఎద్దుల ప్రదర్శన చేయడం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, గుండుమల తిప్పేస్వామి ఫోటోల ముగ్గులు వేశారు. దీంతో అట్టహాసంగా రైతులు మిగతా 3 లో...

కొల్లాపురమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

- అడుగడుగునా ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు
- కొల్లాపురమ్మను దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే

కొల్లాపురమ్మ దేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే దృశ్యం ,కన్వీనర్ శ్రీరాములు ఆతిథ్యం స్వీకరిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 14 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలోజరుగుతున్న కొల్లాపురమ్మ దేవి జాతర మహోత్సవానికి గ్రామస్థుల ఆహ్వానం మేరకు జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,వారిమిత్రుడు ముత్తినేనిరాజగోపాల్ టీడీపీ సీనియర్ నాయకులు, కూటమినాయకులు, కార్యకర్తలకు అడుగడుగునా ఘనస్వాగతం గ్రామస్థులు, టీడీపీ నాయకులు అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ముత్తినేని రాజగోపాల్ టీడీపీ నాయకులు అమ్మవారి ఆలయానికి చేరుకుని కొల్లాపురమ్మ అమ్మవారికి పట్టు చీర, పూలమాలలు సమర్పించి మొక్కులు చెల్లించి అమ్మవారికి దర్శనం చేసుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి గ్రామంలోని మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, పాలబండ్ల సురేంద్ర బీఎస్ ఎన్ ఎల్ అడ్వైజరీ కమిటీమెంబర్ అమర రామ్మోహన్ చౌదరి, అమర పాతిరెడ్డి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమర గంగిరెడ్డి, పాలబండ్ల లోకేష్, అమర చెన్నకేశవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వడ్డే నారాయణ, బోయ నారాయణ, గొల్ల శివ యాదవ్ తదితరులు ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను ఆప్యాయంగ పలకరించి వారి ఆతిత్యం స్వీకరించారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి దందాలపై అధిష్టానం సీరియస్

- ప్రధాన అనుచరుడు గంగారామ్‌పై పలు కేసులు నమోదు - గన్‌మెన్ షేక్షావలి సస్పెన్షన్

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , ఎమ్మెల్యే సన్నిహితుడు గంగారామ్

అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో వరుసగా వెలుగు చూస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దందాలపై పార్టీ అధిష్టానం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. దీంతో పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్నిహితుడు గంగారాంపై మూడు కేసులు ప్రధాననింధితుడిగా చేర్చి దిద్దుబాటు చర్యలను చేపట్టింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల లింగాయత్ కార్పోరేషన్ చైర్మన్ స్వప్న కుటుంబీకులకు చెందిన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కంచె ఏర్పాటు చేశారు. దీనిపై ఆమె ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. స్థలాన్ని కంచేవేసిన వారితో ఆమె మాట్లాడినా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అతనిసన్నిహితుడు గంగారామ్ పేర్లను చెప్పారని ఆమె మీడియాతో పేర్కొన్నారు. అదే విధంగా మూడు రోజుల క్రితం నగర సమీపంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న ఫకృద్దీన్ వద్దకు ఎమ్మెల్యే అనుచరులతోపాటు ఎమ్మెల్యే గన్‌మెన్ షేక్షావలి వెళ్లి గొడవ చేశారు. ఈ సందర్భంలో అక్కడకు వెళ్లిన వారు ఎమ్మెల్యే అనుచరుడు గంగారామ్‌తో ఫోన్‌లో మాట్లాడించగా అతను దుర్భాషలాడటమే కాకుండా 20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారని, ఎగ్జిబిషన్ నిర్వహకుడు ఫకృద్దీన్ ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఎస్పీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గన్‌మెన్ షేక్షావలిని సస్పెన్షన్ చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా నగరంలోని డిమార్ట్ ఎదురుగా మద్యంషాపును నిర్వహిస్తున్న నంబూరివెంకటరమణ షాపుపైగుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ చల్లి మద్యం దుకాణాన్ని కాల్చి వేసేప్రయత్నం చేశారు. సిసి కెమెరాల రికార్డులను పరిశీలించిషాపుదహనానికిప్రయత్నించిన ఎమ్మెల్యే అనుచరుడు మోహన్‌గా గుర్తించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బాధితుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తనకు రూ.20 లక్షలు ఇవ్వాలని లేదంటే మద్యం షాపులో భాగం ఇవ్వాలని బెదిరించారని మీడియా వద్ద వాపోయారు. ఈ మూడు ఘటనల్లో బాధితులంతా టిడిపికి చెందిన కావడంతో బాధితులంతా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మీడియాలో కూడా వైరల్‌గా మారడంతో సిఎంఓ కార్యాలయం తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. దీంతో మూడు ఘటనల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్నిహితుడు గంగారామ్ ప్రమేయం ఉండటంతో సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతోపాటు బాధితుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే సన్నిహితుడు గంగారామ్‌పై నగరంలోని పోలీస్‌స్టేషన్‌లో పలు సెక్షన్లు నమోదు చేసి కేసులను నమోదు చేశారు. ఏది ఏమైనా గతంలో ఎన్నడు లేని రీతిలో నగరంలో భూ కబ్జాలు, దందాలు పెరిగిపోయాయయని, కూటమి పాలనలో పెరిగిపోయాయయని విమర్శలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అత్యంత సన్నిహితుడు గంగారామ్‌పై కేసులు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. ఆయా అంశాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రమేయం ఉందా లేదా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు

- బాలయ్యచే త్వరలో మినరల్ ప్లాంట్ ప్రారంభం - మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న చైర్మన్ అశ్వర్థరెడ్డి , మినరల్ ప్లాంట్ ను పరిశీలిస్తున్న దృశ్యం

హిందూపురం జనవరి 14 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే చింతపండు, ఎండు మిర్చి వ్యాపారాల్లో అగ్రస్థానంలో ఉన్న హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు 50 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో మార్కెట్ యార్డ్ సొంత నిధులతో మిగతా 3 లో...

గ్రామీణ క్రీడలతో యువతలో శారీరక దృఢత్వం- మంత్రిసత్యకుమార్యాదవ్

కబడ్డీ పోటీల్లో గెలుపొందిన ధర్మవరం జట్టుకు ప్రథమ బహుమతి అందజేస్తున్న దృశ్యం

ధర్మవరంటౌన్, జనవరి 14 ప్రభాతవార్త

గ్రామీణ క్రీడలతో యువతలో శారీరక దృఢత్వాన్ని కల్గిస్తుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో సంక్రాం తిసంబరాలుసంప్రదాయ క్రీడాపోటీలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. కోడిపందెలు, రాతిదూలం లాగుడు పోటీలు, మహిళలకు ముగ్గులపోటీలు, మహిళలకబడ్డీ, 120 కిలోల ఇసుక సంచులను ఎత్తే పోటీలు నిర్వహించారు. మహిళల ముగ్గులపోటీల్లో ప్రతిభ చూపిన వారికి ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతియ బహుమతి రూ.10వేలు నగదును మం త్రి సతీమణి త్రివేణి, ఎస్పీ సతీష్ కుమార్ సతీమణి ధరణ్య చేతులమీదుగా అందజేశారు. అదేవింధగా మహిళల కబడ్డీ పోటీలలో ఏడు జట్లు పాల్గొనగా ఇందులో ఫైనల్లో ధర్మవరం, అనంతపురంజట్లు తలపడగా ధర్మవరంజట్టు విజేతగా అనంతపురం జట్టు రన్నర్ గా నిలిచింది. ధర్మవరం జట్టుకు రూ.25వేలు, అనంతపురం జట్టుకు రూ.15వేలు నగదును మంత్రిసత్యకుమార్ అందజేశారు. 120 కిలోల ఇసుకసంచులను ఎత్తేపోటీల్లో దుర్గవిజేతగానిలవగా ప్రథమ బహుమతి కింద రూ.15వేలు, రాముడు ద్వితీయబహుమతికింద రూ.10వేలు, తృతియ బహుమతికింద రూ.5వేలు నరేశ్ అందుకున్నారు..

శిల్పారామంలో అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

నాట్యం చేస్తున్న చిన్నారులు

పుట్టపర్తి టౌన్, జనవరి 14, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనుములపల్లి వద్ద ఉన్న శిల్పారామంలో ఏవో ఖాదర్ వలీ ఆధ్వర్యంలో ఘనంగా సాంస్క్ రృతి కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం భోగి పండుగ సందర్భంగా ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్య శిష్య బృందం 20 మంది పాల్గొని భరతనాట్యం, కూచిపూడి శైలి లో వినాయక స్తుతి,నటరాజ నర్తనం, శివలీలలు, గరుడ గమన, అన్నమయ్య కీర్తనలు, నారాయణతో, అలరులు కురియగా, చేరియశోధకు, శ్రీమన్నారాయణ, కుంభ జ్యోతి నాట్యం, అయ్యప్ప స్వామి వారి హర్వరసనం, తిల్లాన వంటి నాట్యాలకు నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమాన్ని తిలకించడానికి పుట్టపర్తి పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శబరిమల పాదయాత్ర భక్తులకు సన్మానం

-గురుస్వామి గుంతపల్లి నరసింహులు ఆధ్వర్యంలో సత్కారం

గోరంట్ల, జనవరి 14 ప్రభాతవార్త

పాదయాత్ర భక్తులను సన్మానిస్తున్న దృశ్యం

వి త్త కార్తీకమాసంలో శ్రీఅయ్యప్పమాల వేసి మండల దీక్ష పూర్తిచేసి గోరంట్ల నుంచి శబరిమల అయ్యప్పస్వామి ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లి అయ్యప్పను దర్శించుకుని మొక్కు తీర్చుకున్న భక్తులకు పట్టణంలోని దామరోడ్డు వద్ద గల అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని వచ్చిన నాగార్జున, శివారెడ్డిలకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజల అనంతరం వారికి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రాజశేఖర్‌రెడ్డి, గుడిసె నాగరాజు, చాకలి రంగ, సుబ్బిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మణికంఠ, సంతోష్, సైకిల్‌షాపు ఆచారి, కేశవ, మురళిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబరాలు

హిందూపురం టౌన్ జనవరి 14 ప్రభాతవార్త

భోగి వేడుకలలో మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

హిందూపురం పట్టణంలో బుధవారం భోగి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ భోగి పండుగ సంబరాలలో పాల్గొన్నారు, అదేవిధంగా హిందూపురం 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, బిజెపి నాయకుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద భోగి పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా భోగి వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. సంక్రాంతి పండుగ ఆచారాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రమేష్ రెడ్డి ఇంటి వద్ద సంబరాలు

ఘనంగా భోగి వేడుకలు

గుత్తి, జనవరి 14 ప్రభాతవార్త

భోగి మంటలు వేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో మకర సంక్రాంతి వేడుకల్లో భాగంగా బుధవారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువ జామునే ప్రజలు భోగి మంటలు వేసి ఉత్సాహంగా వేడుకలు చేసుకున్నారు. అదేవిధంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పిపిపి విధానానికి వ్యతిరేకంగా జీఓలను భోగి మంటలలో ఆ పార్టీ నాయకులు దహనం చేశారు. అదేవిధంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టంలో మార్పులు, విద్యుత్ బిల్లులకు సంబంధించిన జీఓ ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు.

కంపాక్టర్‌కు మరమ్మతులు చేయించిన అధికారులు

వార్త ప్రభావం

వాహనానికి మరమ్మతులు చేయిస్తున్న దృశ్యం

గుంతకల్లు, జనవరి 14 ప్రభాతవార్త

పట్టణంలోని చెత్తను తీసుకెళ్లే పెద్ద వాహనం (కంపాక్టర్)కు అధికారులు మరమ్మతులు చేయించారు. మంగళవారం వార్త దినపత్రికలో "మళ్లీ మొరాయించిన బిగ్ కంపాక్టర్" అన్న కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏఈ ప్రతాప్ వాహనానికి బుధవారం మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెచ్చారు.

ఉరివేసుకుని మృతి చెందిన నాగేశ్వర్‌రాజు

మృతి చెందిన నాగేశ్వర్‌రాజు

బెలుగుప్ప, జనవరి 14 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో నాగేశ్వర్‌రాజు(53) బుధవారం ఉదయం ఉరివేసుకుని మృతి చెందాడని, అద్దెకిచ్చిన యజమాని తలుపుతట్టి చూడగా తలుపులు తీయకపోవడంతో తలుపులను బద్దలు కొట్టి చూస్తే దూలానికి వేలాడిన మృతదేహాన్ని చూసి, స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీ లించి, వివరాలను సేకరించి మృతదేహాన్ని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. పోలీసుల వివరాల మేరకు.. ఇతను ఏడు సంవత్సరాలు బిఎంసి కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఒంటరిగా జీవించేవాడు. ఇతను భార్యకు గూరంగా ఉండటంతో భార్య స్వరూపాణి ఇద్దరు కుమారులతో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది. నా చావుకు ఎవరు బాధ్యులు కారని సూసైడ్ నోట్ రాసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు.

సామాజిక కార్యకర్త చల్లా కిషోర్ కు మాజీ మంత్రి పరిటాల సునీత సన్మానం

కళ్యాణదుర్గం జనవరి 14 ప్రభాతవార్త

చల్లా కిషోర్ ను సన్మానిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన చల్లా కిషోర్ కుమార్ చౌదరిని రాప్తాడు వేదికగా ఇంసిప్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత కళ్యాణదుర్గం ప్రాంతంలో వినియోగదారుల ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంతోపాటు పలు సామాజిక సేవలో పాల్గొన్న నేపథ్యంలో రాష్ట్ర ఉత్తమ సేవా అవార్డు కూడా అందుకున్నారు. ఉప ఖజానా శాఖలో పనిచేస్తున్న కిషోర్ కుమార్ సువార్తికుడుగా ఏసు సేవలో విరుచుతంగా పాల్గొని పలు అవార్డులు అందుకున్నారు. ఎన్జీవో నాయకుడుగా కూడా సమస్యలపై పోరాటం చేసి మన్నలను అందుకున్నారు. సామాజికలో ప్రత్యేకతను చాటుకున్న కిషోర్ కుమార్ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయన సన్నిహితులు జిల్లా జర్నలిస్టు సంఘం ఉపాధ్యక్షులు లింగప్రసాద్, ఓబుల రాజు, ఆర్టీసీ మర్రి స్వామి, రోజులీ రాజేష్, శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి సంబరాల్లో కమిషనర్ సతీష్ కుమార్ మెప్మా సిబ్బంది

సంక్రాంతి సంబరాలను పర్యవేక్షిస్తున్న కమిషనర్ సతీష్ కుమార్

పెనుకొండ జనవరి14 (ప్రభాతవార్త)

పెనుకొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీలలో పాల్గొన్న మెప్మా సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు వేస్తున్న ముగ్గులను,సాంప్రదాయ పద్ధతులను, పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్,మెప్మా సి ఓ సాధిక పర్యవేక్షించారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు విజయవంతం కావడంతో గత కొద్ది రోజుల నుండి సంక్రాంతి సంబరాల ఏర్పాట్లలో సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు,మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.

భోగిమంటల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణ జీవో ప్రతులు దగ్ధం

భోగిమంటల్లో మెడికల్ కళాశాలలా ప్రైవేటీకన్న జీవోల ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి 14 ప్రభాతవార్త

పేద విద్యార్థుల కు వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగమే ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణఅంటూ కూటమిప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ నినాదాలుచేసి ప్రభుత్వం మెడికల్‌కళాశాలలా జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి వైఎస్ఆర్సిపినాయకులు దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట పంచాయతీ ఎంపీటీసీ మహబూబ్ బి, వైయస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీటీసీ మహబూబ్ బీ,సర్పంచ్, క్రిష్టయ్య.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి 14 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని ఏ ఎం డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం వలిమా రిసెప్షన్ కార్యక్రమంనిర్వహించగా ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ ఎంపీటీసీ మహబూబ్ బీ, షేక్ మునీర్ నూర్ఏ చెస్మి వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కక్కలపల్లి సర్పంచ్ కిష్టప్ప, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

క్రీడోత్సవాలు క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,జనవరి 14 ప్రభాతవార్త

యువతకు క్రికెట్ మ్యాచ్‌లకు ఆర్థిక సాయం అందజేస్తూ ఆదర్శంగా చియ్యేడు బండి గోపాల్, జయరాములు సంక్రాంతి సంబరాల్లో భాగంగా చియ్యేడు గ్రామస్తులు ఏర్పాటుచేసిన సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్‌ను చియ్యేడు బండి గోపాల్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చియ్యేడు బండి గోపాల్, జయరాములు మాట్లాడుతూయువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతాయని చెప్పారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని సూచించారు.

లక్ష్మినరసింహస్వామి సన్నిధిలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

-తొలి మూడు స్థానాల్లో నిలిచిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త

పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు

సం క్రాంతి పండు గను పురస్కరించుకొని మండల పరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మి నరసింహస్వామి ఆలయ ఆవరణంలో బుధవారం జరిగిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి, దేవాదాయ ధర్మా దాయశాఖ కర్నూల్ ఉప కమీషనర్ కార్యా లయం పర్య వేక్షకులు సి.యన్. తిరుమలరెడ్డి పర్యవేక్షణలో జరిగిన పోటీల్లో పెన్నహోబి ళంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల కు చెందిన 15మంది మహిళలు ఉత్సాహంగాపాల్గొన్నారు.వారు ఆకర్షనీయ మైన రంగు రంగుల ముగ్గులు వేయగా అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో ఉరవకొండకు చెందిన జంగం నిర్మలమ్మ వేసిన ముగ్గు మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా 3,000రూపాయలు, కోనాపురం చెందిన చాకలి ప్రశాంతి వేసినముగ్గు రెండవ స్థానంలో నిలువగా 2,000రూపాయలు, ఉరవకొండకు చెందిన పూజారి జి.శ్రీదేవి వేసిన ముగ్గు మూడవ స్థానంలో నిలువగా 1,000 రూపాయల చెక్కులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ద్వారకనాథా చార్యులు, జూనియర్ సహాయకులు మారుతి, తెలుగుదేశం పార్టీ నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, చాబాల ఎర్రిస్వామి, ఎం.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచి బహుమతుల చెక్కులు అందుకున్న మహిళలు

గోరంట్ల ప్రజలకు...మకర జ్యోతి దర్శనం

-గురుస్వామి అన్నపూర్ణ ఆది ఆధ్వర్యంలో...పాదయాత్ర భక్తులకు సన్మానం

మకరజ్యోతి దర్శనంలో భక్తులు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న గురుస్వామి

గోరంట్ల, జనవరి 14 ప్రభాతవార్త

మకర సంక్రాంతి నాడు శబరిమల కొండల్లో దర్శనమిచ్చే మకరజ్యోతిని పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలోని చంద్రశేఖర్ థియేటర్ వద్ద గల శ్రీఅయ్యప్పస్వామి సన్నిధి వద్ద బుధవారం సాయంత్రం మకరజ్యోతినివెలిగించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి ఎంకె ఆదినారాయణ సూచనల మేరకు గురుస్వామి అన్నపూర్ణ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేకపూజల అనంతరం మాధవరాయస్వామి ఆలయం ముఖద్వారం మండపంపై పట్టణ ప్రజలు దర్శించుకునేలా ఎత్తైన స్థూపంపై మకరజ్యోతిని వెలిగించి స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణుఘోష పలుకుతూ పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇటీవల గోరంట్ల నుంచి శబరిమలకు పాదయాత్రగా వెళ్లిన భక్తులు నాగార్జున, శివారెడ్డి, తదితరులకు ఆలయ ప్రాంగణంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో జవులి కిష్టప్ప, పులేరు పొగాకు హరి, కట్టా నారాయణ, డీలర్ రమేష్, జీనంవాండ్లపల్లి సాయికుమార్, కావేరి, ఎస్‌వి నారాయణ, తదితర భక్తబృందం పాల్గొన్నారు.

పోక్సో యాక్ట్ కేసులో నిందితుడి అరెస్టు

గుంతకల్లు డి.ఎస్.పి శ్రీనివాసులు

ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణానికి చెందిన ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో లొంగదీసుకుని మోసగించగా నమోదైన పోక్సో యాక్ట్ కేసులో నిందితుడిగా ఉన్న బొమ్మనహాల్ మండలం శ్రీధరగట్ట గ్రామానికి చెందిన హరిజన శివమణిను అరెస్టు చేసినట్లు గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుడిపై ఉరవకొండ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 177/2025 యు/ఎస్ 65 (1), 315 (2) బిఎస్ఎన్ అండ్ సెక్షన్ 5 రెడ్ విత్ 6 ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోక్సో) యాక్ట్2012 కింద కేసు నమోదు అయిందని తెలిపారు. నిందితుడు పట్టణంలోని కేకే పెట్రోల్ బంకు కూడలిలో ఉండగా అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ కు ఆదేశించారని డిఎస్పి వివరించారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలో జనసేన శ్రీదేవి ముగ్గుకు ప్రథమ బహుమతి

పెనుకొండ జనవరి 14 (ప్రభాతవార్త)

సంక్రాంతి సంబరాలలో ప్రథమబహుమతి పొందిన ముగ్గుతో శ్రీదేవి

మంత్రి సవిత ఆధ్వర్యంలో బుధ వారం పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో వందలమంది మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న జనసేన మహిళానాయకురాలు శ్రీదేవి సంక్రాంతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా వేసిన ముగ్గు ఆకట్టుకుంది. ఆమె వేసిన ఈ ముగ్గు ప్రథమ బహుమతికి ఎంపికైంది. మంత్రి సవిత నిర్వహించిన బహుమతుల ప్రధానంలో శ్రీదేవికి మొదటి బహుమతిగా రూ.10 వేలు నగదు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి నేను వేసిన ముగ్గుకు ప్రథమ బహుమతి రావడం,బహుమతిని మంత్రి చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

గోరంట్ల వార్డు మెంబర్...జొన్న ఆదిలక్ష్మమ్మ మృతి

మృతి చెందిన వార్డు మెంబర్ (ఫైల్ ఫోటో)

గోరంట్ల, జనవరి 14 ప్రభాతవార్త

గోరంట్ల మేజర్ పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 1వార్డు 2బ్లాక్ వార్డు మెంబర్, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్న ఆంజనేయులు తల్లి జొన్న ఆదిలక్ష్మమ్మ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఇటీవల కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు కుమారుడు జొన్న ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం చౌడేశ్వరి కాలనీలోని జొన్న ఆంజనేయులు ఇంటి వద్ద ఆమె పార్థివదేహానికి పలువురు నివాళులు అర్పించారు.

సంక్రాంతి మానవ వికాసానికి వెలుగునిచ్చే కాంతి పండుగ

సంక్రాంతి పండుగ దృశ్యాలు

కళ్యాణదుర్గం జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి వచ్చిందంటే గ్రామాల్లో నూతన జీవన విధానానికి నాంది పలుకుతూ సంతోషాలను పంచుకునే పండుగ వేడుకగా జరుపుకుంటారు. సమ్యక్+ క్రాంతి= సంక్రాంతి: సమ్యక్ అనగా అన్ని కోణముల నుండి సమగ్రమైన, క్రాంతి అనగా చైతన్యము, మార్పు,జ్ఞానమని అర్థము. భారతీయుల పండుగలన్నిటి వెనుక ఆధ్యాత్మిక, ఆరోగ్యపరమైన అంతరార్థా లుంటాయి. సంక్రాంతి నుండి సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం వల్ల తీక్షణత వేడిమి క్రమేపీ పెరుగుతుంది పగటి వేళల సమయం అధికమవుతూ వస్తుంది. అజ్ఞానపు చీకట్లు తొలగి మానవుల ప్రయాణం క్రమేపీ జ్ఞానం వైపు చైతన్యం వైపు సాగాలనేది ఆధ్యాత్మిక సందేశం. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడమే తరువాయి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఉత్తరాయణం సంక్రాంతి నుండి ఆరు నెలలు కొనసాగుతుంది. ఆ సమయంలో మరణించిన వారికి పుణ్యలోకాలు ప్రాప్తిస్థాయేనేది ప్రశస్తి. మహాభారత యుద్ధంలో తీవ్రంగా గాయపడిన భీష్మ పితామహుడు స్వచ్ఛంద మరణం కోరుకున్నప్పుడు దేహాన్ని వదలడం వరం కలిగి ఉండి అంపశయ్యపై శయనించి ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చు వరకు వేచి ఉండి ప్రాణాలు వదిలాడనేది ప్రతీతి. రైతులు తాము ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికొచ్చి వారి ధాన్యాగారాలు నిండుకుంటాయి. రైతులు తాము పండించిన పంట ధాన్యాలను తమ కుటుంబాలకు సేవలందించిన పలువురి సేవకులందరికీ పంచి వారితో కలిసి ఆనందాన్ని పంచుకుంటారు.ఒక నాటి గ్రామసీమల్లో శ్రమైక జీవన సౌందర్యం విలసిల్లేది. వివిధ వృత్తుల పనివారలు తాము తయారు చేసిన వస్తువులను పరస్పరం మార్చుకుని కృషీవలుల నుండి ఆహార ధాన్యాలు ప్రతిగా పొంది సామరస్యంగా ఆనందంగా జీవించేవారు. సంక్రాంతి సామాజిక సమరసతా జీవనానికి గ్రామీణ వికాసానికి మంచి ఉదాహరణ. గాలి పటాలు ఎగురవేయడం కేరింతలు కొట్టడం చిన్న పిల్లలకు ఎక్కడలేని సంతోషాన్నిచ్చే పండుగగా పరిగణించాలి. గంగిరెద్దుల వారు ఉదయమే బసవన్నలతో నాట్యవిన్యా సాల ప్రదర్శనలు చేయిస్తూ ఆయా గృహస్థులను ఆశీర్వచనాలతో కూడిన పొగడ్తలతో ముంచెత్తుతూ భిక్ష గైకొనిపోతారు. హరిదాసులు హరి గుణ గానం చేస్తూ ఇల్లిల్లు తిరిగి ఆధ్యాత్మిక జ్ఞాన ప్రబోధం చేయడం భిక్షను స్వీకరించడం జరుగుతుంది. సంక్రాంతికి పరస్పరం ప్రేమ భావంతో తమ సంపదలను పదుగురు పంచుకొనే ప్రేరణాదాయకమైన గొప్ప పండుగ. వృషభములు ఆరుగాలం శ్రమించి మకర సంక్రాంతి నుండి తిరిగి తొలకరి వర్ష ఋతువు ప్రారంభమయ్యేంతవరకు విశ్రాంతి తీసుకొని బలాన్నిసమకూర్చు కుంటాయి. రైతుల ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి. రైతులు తమకు సేవలందించి తమ మనుగడకు సహాయ పడిన పశువులకు కృతజ్ఞతగా పూజలు చేయడం, అలంకరించడం, వాటికి పండుగ నాటి పిండి వంటలు తినిపించ డం ద్వారా వాటిని కూడా సంతోష పరుస్తారు. గాలి పటాలు ఎగురవేయ డం, పిల్లలకు ఉత్సాహాన్ని ఇస్తాయి. గంగిరెద్దుల నాట్య విన్యాసాలు పొగడ్త లు, పలువురికి ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలుగజేస్తాయి. హరిదాసుల హరికథా కాలక్షేపాలు సామాన్య జనులకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందిస్తాయి. కోడి పందాలు మరింత శోభను చేకూర్చి సంక్రాంతికి నూతన క్రాంతినిస్తాయి. సంక్రాంతి పండుగ సమగ్ర మానవ వికాసానికి ప్రతీకగా స్ఫూర్తివంతమైన సందేశాన్ని ఇస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

03ATP14_03ATP14.qxd 14-01-2026 PM 11:11 Page 1

భోగివేడుకల్లో మంత్రి సత్యకుమార్,పరిటాలశ్రీరామ్, చిలకం

గురవయ్యలతో కలిసి విన్యాసాలు చేస్తున్న మంత్రి

గంగిరెద్దు విన్యాసాన్ని తిలకిస్తున్న పరిటాలశ్రీరామ్

పందేనికి కోడిపుంజును వదులుతున్న పరిటాలశ్రీరామ్

(మొదటి పేజీ తరువాయి) నిలిచింది. అనంతరం మంత్రి సత్యకుమార్ మాట్లాడు తూ...బోగిఅనేది మకరసంక్రాంతికి ముందు రోజు జరుపుకునే పండుగ అన్నారు. మన సంస్క్ృతి, సంప్రదాయాలు తరతరలాలకు అందాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలన్నారు. గ్రామీణ ఐక్యతను గుర్తు చేసే సంక్రాంతి సంబరాలు యువతలో కూడా సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయ న్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడు తూ.....

మంత్రిసత్యకుమార్యాదవ్ ధర్మవరంకు నిజమైన పండుగవాతావరణాన్నితీసుకువచ్చారన్నారు. సంక్రాంతి అంటే రైతుల పండగ అని ఇక్కడ రైతులకు ఉపయోగ పడే విధంగా అత్యాధునిక పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ స్టాల్స్ ఏర్పాటుచేయడం హర్షనీయమన్నారు. చిలకం మాట్లాడుతూ. ధర్మవరం లోనిర్వహించిన సాంప్రదాయబద్దంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయన్నారు.కానీ కాలం మారుతున్న కొద్ది కొన్నింటిని కాపాడుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, దూదేకులసంఘం రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లిషరీఫ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డిశ్రీనివాసులు, టీడీపీనాయకులు చింతలపల్లి మహేశ్,పణికుమార్, పరిశేసుధాకర్, సంధారాఘవ, భీమనేని ప్రసాదానాయుడు, విజయ్ సారథి, చిగిచెర్ల రాఘవరెడ్డి,జింకాపురుషోత్తం,మాదవరెడ్డి, గుడిపాటిచంద్ర, రాజ్ కుమార్ నాయుడు, పళ్లెంక్రిష్ణ, కేశగాళ్లశీన, కొత్తపేట ఆది,బాబుసాబ్, చట్టా లక్ష్మీనారాయణ గంగారపు రవి, ధనుంజయ నాయుడు, హేమరాజు, కిరోసిన్ పోతలయ్య,శివరాం, మేకల లోకేష్, ఇర్షాద్,కత్తుల బాబ్జి, బీజేపీ జిల్లా ప్రదానకార్యదర్శి సాకే ఓబుళేశు, పట్టణ, రూరల్ అధ్యక్షులు జింకా చంద్ర, గొట్లూరు చంద్ర, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఎస్పీ పి జగదీష్, సతీమణి హేమ జగదీష్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి అంటే ఇంటి ముందు అందమైన రంగవల్లులు, పిండివంటలు, చిన్నపిల్లల సందడి ఇవి మాత్రమే కాదు. పండుగ అంటే సంప్రదాయ దుస్తులు. పండుగ నాడు మహిళలు పట్టుచీరల్లో మెరిస్తే మగవారు పంచెలతో అదరగొడతారు. ఇది సర్వసాధాణమే.. అయితే ఎప్పుడూ ఖాకీ దుస్తుల్లో ఉండే పోలీసులు పంచెలు కడితే అది కదా అసలు పండగంటే. అనంతపురం జిల్లా పోలీసులు కూడా పట్టుబట్టలు కట్టుకుని సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఖాకీ దుస్తులు వేసినా లాఠీ పట్టినా దొంగలకు దడ. నిత్యం ఖాకీ బట్టలతో తీరిక సమయం లేకుండా గడిపే పోలీసులకు పండుగ నాడు కూడా పనే ఉంటుంది. వారికీ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకుని ఆనందంగా ఉండాలని అనుకుంటారు. కానీ అం దుకు వారికి సమయం దొరకకా అటువంటి ఆనందాలను మిస్ అవుతున్నారు. అయితే అనంతపురం జిల్లాలో పోలీసులు మాత్రం సంక్రాంతి సంబరాలు జరుపుకుని వారి కుటుంబాలతో ఆనందంగా గడిపారు. గ్రామీణ సంస్క్ృతికి దర్పణం పట్టే విధంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన సాంప్రదాయ సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి సంబరాలలో జిల్లా ఎస్పీ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భోగి మంటలు వెలిగించారు. గాలిపటాలు ఎగురవేశారు. జిల్లా ఎస్పీ గుండాట ఆడారు. ఉట్టి కొట్టారు. ఇలా పలు రకాల సంప్రదాయాల క్రీడలు నిర్వహించారు. అలంకరించిన ఎద్దుల బండి ఎక్కి రైతుల తరహా జిల్లా ఎస్పీ రైతు బిడ్డలా ఎద్దుల బండి తోలారు. పోలీ సు సిబ్బంది వేసిన ముగ్గులను పరిశీలించారు. ప్రతిభావంతుల్ని అభినందించారు. పిల్లలకు ఎస్పీ సతీమణి హేమ జగదీష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవించాలని ముఖ్యంగా రైతులు సుభిక్షంగా ఉండలని ఆకాంక్షించారు. పోలీసులు తమ విధుల్లో నిత్యం బ్యుజీగా ఉంటారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల కాస్త ఉపశమనం కల్గి మరింత ఉత్తేజంతో మున్ముందు విధులు నిర్వర్తించే అవకాశం ఉందన్నారు. సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లకుండా సంక్రాంతి పర్వదినం ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి , పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భోగిమంటల కార్యక్రమంలో ఎస్పీ దంపతులు 4) ఎడ్ల బండి పైన వస్తున్న ఎస్పి

సనాతన సాంప్రదాయాలు ప్రతిభంభించిన సంక్రాంతి సంబరాలు

(మొదటి పేజీ తరువాయి) ప్రజల మరింత ఆనందంగా ఉన్నారన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూస్తోందనీ సమర్థవంతమైన నాయకత్వంలో ఉన్న ఏపీకి భారీగా పెట్టుబడులు తరలొస్తున్నాయన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉన్నా, ఒకరు మాత్రమే అసూయతో రగిలిపోతున్నారంటూ జగన్ పై ఆమె విమర్శలు గుప్పించారు. కొత్తదనాన్ని ఆహ్వానించడమే భోగి ఉద్దేశమని,ఈపండగ నుం చైనా జగన్ బుద్ధి మారాలని కోరుకుంటున్నట్లు మంత్రి సవిత అన్నా రు.వం దలాది మంది మహిళలతో ముగ్గుల పోటీలు, ఎద్దుల బండ్ల పోటీలు,క్రీడా పోటీలు, విద్యార్థినీ విద్యార్థుల సాంప్రదాయ నృత్యాలతో మంత్రి ఆధ్వ ర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి,క్రీడలలో గెలుపొందిన వారికి మంత్రి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి శ్రీదేవి రూ.10 వేలు,రెండవ బహుమతి పద్మావతీ కి రూ.5 వేలు, మూడవ బహుమతి అనసూయకు రూ.3 వేలు,2ప్రత్యేక బహు మతులుతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంక్రాంతి కానుకలు అందజేశారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సంక్రాంతి కానుకలు అందించారు. క్రీడలతో పాటు కోలాటం, చెక్కల భజన,గోరవ య్యాల నాట్యం,పొట్టేళ్లు పందాలు, గాలిపటం ఎగరవేయడం, డోలు ప్రదర్శన వంటి సాంస్క్ృతిక ప్రదర్శనలు సనాతన సంప్రదాయాలను ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సతీష్ కు మార్, మెప్మా సి ఓ సాధిక, మున్సిపల్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ కృష్ణ చౌదరి, టిడిపి నాయ కులు మాధవ నాయుడు, సింగల్ విండో చైర్ పర్సన్స్ రోద్దం వీరాంజనే యులు,బెలాల చెరువు చంద్ర,పోతిరెడ్డి,టిడిపి నాయకులు

బహుమతులు అందజేస్తున్న మంత్రి

సోమందపల్లి నీరుగం టి చంద్ర,మండల కన్వీనర్లు, పెను కొండ పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరా ములు,పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర,గుటురు మల్లికార్జున,బండ కురుబ వాండ్లపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్ ఎద్దులబండి తోలి అలరించారు,చిన్న పోతన్న, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు రామాంజనేయులు తదితరుల పొట్టేళ్ల పోటీలతో అలరించారు, దుద్దేబండ బోయ రామకృష్ణ,బిజెపి నాయకులు రామకృష్ణ, కౌన్సిలర్లు గీత హనుమంతు, ఎస్ ఎస్ గిరి నాయకులు కురుబ నంజుండ,మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, చంద్రాయు డు,శాపురం బోయ రాము, బండలనూర్, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్రాంతి అంటే రైతాంగం పండుగ - నార్పల సత్యనారాయణరెడ్డి

నార్పల జనవరి 14, ప్రభాతవార్త

తెలుగు వారందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ బంధుమిత్రులతో ఇంటికి వచ్చి ఆనందంగా ఆహ్లాదకరంగా జరుపుకునే సంక్రాంతి పండుగ నే రైతాంగం పండుగ అని అంటారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న 2019 2024 సంవత్సరం వరకు రైతాంగానికి కావలసిన సదుపాయాలు రైతు భరోసా ద్వారా, ఇన్పుట్ సబ్సిడీల ద్వారా ఇన్సూరెన్స్ ల ద్వారా, గిట్టుబాటు ధరల ద్యారా కూడా జగనన్న ప్రభుత్వం పెద్ద ఎత్తున గట్టిగా నిలబడిం దన్నారు. మనమందరం పూర్వ సంక్రాంతి వైభవం కోసం 2029లో జగనన్న ప్రభుత్వం రావాలని ఆశిద్దాం. ముఖ్యంగా జగనన్న ప్రభుత్వం వస్తే రైతాంగానికి మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నామన్నారు.

నార్పల సత్యనారాయణరెడ్డి

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమైంది; మాజీ మంత్రి బి శ్రీరాములు

బళ్ళారి జనవరి 14 ప్రభాతవార్త:

జనవరి 01న జరిగిన బ్యానర్ అల్లర్ల సందర్భంగా జరిగిన కాల్పుల ఘటనతో సహా కళ్యాణ కర్ణాటక ప్రాం తంలో జరుగుతున్న అసహ్యకరమైన సంఘటనలను ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మాజీ మంత్రి బి శ్రీరాములు ఆరోపించారు. ఈరోజు తన నివాస కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అల్లర్లకు సంబంధించి అన్ని రకాల ఆధారాలను సిఐడి దర్యాప్తు బృందానికి సమర్పించామని అన్నారు. ఈ కేసులో నిష్పాక్షిక దర్యాప్తు చేయడానికి బదులుగా, మా పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నెల 17న వేలాది మంది కార్యకర్తలతో, దేశ ప్రజలతో బళ్లారి నగరంలో భారీ సదస్సు నిర్వహించాలని నిర్ణ యించారు. అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వ హించబడింది, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గంజాయి వ్యాపారులపై కఠినమైన చట్టం, కానీ అల్లర్ల కేసులపై మెతక వైఖరి?27/విదీశళీ చట్టం కింద గంజాయి వ్యాపారులపై బలమైన కేసులు నమోదు చేయబడుతున్నాయా? అయితే, మానవ ప్రాణాలను బలిగొన్న అల్లర్ల కేసులపై ప్రభుత్వం మెతక వైఖరిని పాటించడం ఖండించదగినది. ఈ కేసులు పునరావృతం కాకుండా పోరాడటానికి మా పార్టీ మాకు మద్దతు ఇచ్చిందని ఆయన అన్నారు.డోంబి అల్లర్ల కేసుకు, బళ్లారిలో రాజశేఖర్ మరణానికి న్యాయం చేయా లని డిమాండ్ చేస్తూ, బళ్లారిలో చట్ట వైఎల్యాన్ని వ్యతిరేకిస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రిం చాలని డిమాండ్ చేస్తూ బళ్లారి నుండి బెంగళూరుకు నడుచుకు ంటూ పోవాలని నిర్ణయిం చారు. ఈ మార్చ్‌కు కేంద్ర నాయకుల మద్దతు ఉంది, కేంద్ర నాయకులు పాల్గొంటారు, 20 రోజుల మార్చ్‌కు రూట్ మ్యాప్ సిద్ధం చేయబడింది మరియు అవసరమైన అన్ని సన్నాహాలు పూర్తయ్యాయి. బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇచ్చింది, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర అనుమతి ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ మార్చ్ మరియు పోరాటానికి కేంద్ర మంత్రులతో సహా సీనియర్ పార్టీ నాయకులను ఆహ్వానించారు. ఈ పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు వ్యక్తమవుతోంది,నగరంలోని మున్సిపల్ మైదానంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని అధికారికంగా ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంలో మాజీ మంత్రి గాలి జనార్ధన రెడ్డి, మాజీ ఎంపీ సన్న ఫకీరప్ప, మాజీ ఎమ్మెల్యే టిహెచ్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు.

నిప్పును చెదలు తినలేదు!

(మొదటి పేజీ తరువాయి) ఉన్నానని నాటి పరిస్థితిపై ఆవేదన చెందారు. చంద్రబాబు తప్పు చేశారనడానికి అతని వద్ద కనీస ఆధారం లేకపోయినా మరుసటి రోజు ఉదయాన్నే అక్రమంగా అరెస్టు చేసి విజయవాడ తరలించారని వెల్లడించారు. తమ నాయకుడితో పాటు అదే వాహనంలో తాను కూడా విజయవాడ చేరానన్నారు. నంద్యాల నుంచి దారి పొడవునా బారులు తీరిన ప్రజాభిమానం, అధినేత అరెస్టును జీర్ణించుకోలేక ప్రజలు రోడ్డుకడ్డ ంగా బైఠాయించారన్నారు. వారిని, టిడిపి బలగాలను దాటించుకుంటూ చంద్రబాబును విజయవాడ చేర్చడానికి పోలీసులకు 12గంటలకు పైగానే సమయం పట్టిందని వివరించారు. తరువాతి రోజు ఆయన్ను రాజమండ్రి జైలుకు తరలించి జగన్ తన కడుపు మంట చల్లార్చు కున్నాడని తెలిపారు. ఐతే అసలు కథ అక్కడి నుంచే ప్రారంభమైందని, జగన్ రెడ్డి రాజకీయ పతనానికి అక్కడే అంకురార్పణ జరిగిందని కాలవ స్పష్టం చేశారు. ఊరు వాడ పల్లె పట్టణం తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబికిందన్నారు. అది రాష్ట్ర సరిహద్దులు దాటి దేశవ్యా ప్తమైందని, రోజుల ం గడిచేకొద్దీ దేశ ఎల్లలు చెరిగిపోయాయని తెలిపారు. విదేశాల్లో సైతం తెలుగు వారంతా ఎవరికి తోచిన పద్ధతుల్లో వాళ్లు చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించడం ప్రారంభించారన్నారు. ఇలా తెలుగునేలపై పుట్టిన ఓ నాయకుడికి సుమారు 70దేశాల్లో ప్రజలు బాసటగా నిలవడం అపూర్వం, అనితర సాధ్యమన్నారు. అక్రమ కేసులో 53రోజుల పాటు జైలులో గడిపిన చంద్రబాబులో ఇసుమంతైనా భయం కనిపించ లేదన్నారు. జగన్ రెడ్డి కబంద హస్తాల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్న పట్టుదల ఆయనలో పెరిగిందన్నారు. ఫలితంగా 2024 ఎన్నికల్లో 164 స్థానాలతో కూటమి రాష్ట్రంలో అధికారం చేపట్టిందని కాలవ విశ్లేషించారు. ఆయన్ను జైలుపాలు చేసి కసి తీర్చుకున్నానని పైశాచిక ఆనందం పొందిన జగన్, అతని పార్టీ 11స్థానాలకే పరిమితమైందన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని తెలియజేశారు. ఈ ఘన విజయానికి చంద్రబాబు అక్రమ అరెస్టు కూడా ప్రధాన కారణాల్లో ఒకటని చెప్పవచ్చని తెలిపారు. స్కిల్ కేసులో నిజాలను తప్పుగా అర్థం చేసుకోవడం వల్లే అలా జరిగిందని దర్యాప్తు సంస్థ ఒప్పుకోవడం, పర్యవసానంగా న్యాయస్థానం సదరు కేసును కొట్టివేయడం నిజానికున్న బలాన్ని నిరూపిస్తోందని వెల్లడించారు. నేడు మనముందు సచ్చీలుడిగా నిలుచున్న చంద్రబాబు సమకాలీన రాజకీయాల్లో నిజాయితీకి నిలువెత్తు సంతకమనడం అతిశయోక్తి కానేరదని కాలవ స్పష్టం చేశారు.

కనీస మద్దతు ధర పథకం కింద తెల్ల జొన్నల కొనుగోలు

బళ్లారి జనవరి 14 ప్రభాతవార్త:

202526 రుతుపవనాల సీజన్‌కు చెందిన తెల్ల జొన్నలను కనీస మద్దతు ధర పథకం కింద రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తామని ఆహార, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం, రైతులు మద్దతు ధర పథకం కింద జొన్నలను విక్రయించడానికి ముందుగా వ్యవసాయ శాఖ యొక్క పండ్ల సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసుకోవాలి. తరువాత వారు సంబంధిత తాలూకా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్లు, తాలూకా వ్యవసాయ ఉత్పత్తుల సహకార అమ్మకాల సంఘాలు మరియు ప్రాథమిక వ్యవసాయ రుణ సహకార సంఘాలలో తెరిచిన కొనుగోలు కేంద్రాలలో జొన్నలను విక్రయించడానికి నమోదు చేసుకోవాలి. 202526 రుతుపవనాల సీజన్‌కు చెందిన తెల్ల జొన్నల నమోదు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది...మద్దతు ధర:..తెల్ల జొన్నలుహైబ్రిడ్: రూ.3,699 (క్వింటాల్‌కు) తెల్ల జొన్నలుమల్దండి: రూ.3, 749 (క్వింటాల్‌కు) కొనుగోలు కేంద్రాల వివరాలు: బళ్లారి తాలూకా లోని తాలూకా వ్యవసాయ ఉత్పత్తుల సహకార సంఘం, బళ్లారి మరియు మోకా, అసుండి, రూపనగుడి, అమరాపుర గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.కురుగోడు తాలూకాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.సిరుగుప్ప తాలూకాలోని కె. బెళగల్లు, కరూర్, హత్కొల్లి, బడుగుప్ప, బి.ఎం. సుగురు, తాలూర్, ముద్దతనూర్, అరలిగనూరు, సిరిగేరి గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.కంప్లి తాలూకాలోని తాలూకా వ్యవసాయ ఉత్పత్తుల సహకార సంఘం, కాంప్లి మరియు ఎమ్మిగనూరు గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. రైతులు పైన పేర్కొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి వ్యవసాయ శాఖ నుండి పొందిన పండ్ల గుర్తింపు కార్డు మరియు ఆధార్‌తో నమోదు చేసుకోవాలి. తెల్ల జొన్న/విత్తన పంటలను పండించి జొన్న సేకరణ కేంద్రాలలో జొన్నగా నమోదు చేసినా లేదా అక్రమ జొన్నలను నమోదు చేసినా, తగిన చట్టప రమైన చర్యలు తీసుకుంటారు.మరిన్ని వివరాల కోసం, సంబంధిత తాలూ కాలలోని సేకరణ కేంద్రాలను సందర్శించడం ద్వారా సమాచారం పొందవచ్చు.

కత్తులు కట్టక కోడి పందేలు

(మొదటి పేజీ తరువాయి) ఆవులను, ఎద్దులను ముస్తాబు చేసి ప్రదర్శనకు తీసుకొచ్చారని తెలిపారు. ఆవులు, ఎద్దుల ప్రదర్శనను గుండుమల తిప్పేస్వామితోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ, మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తిలు పరిశీలించారు. ఈ సంక్రాంతి సంబరాలను తమిళనాడు రాష్ట్రం తర్వాత కోస్తా ఆంధ్ర కృష్ణ, గుంటూరు, పశ్చిమగోదావరి, భీమవరంలలో నిర్వహిస్తారని, మరిచిపోతున్న సంక్రాంతి సంబరాలు, వేడుకలను ఇక్కడ జరపడం ఆనందదాయకమన్నారు. ఎడ్లబం డ్లపై వచ్చి గుండుమల శ్రీనివాసమూర్తి, లక్ష్మినారాయణ తదితరులు ఎడ్లబండ్లపై ఎక్కి సంబరాలను తిలకించారు. మండలంలో ఉన్న మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. మండలంలోని రైతులు మూగ జీవాలను బాగా అలంకరించి ప్రదర్శించారు. కత్తులు లేని కోళ్ల పందెలు చూపరులను ఆకట్టుకున్నాయి. వెరసి సంక్రాంతి సంబరాలు మండలంలో అంబరాన్ని అంటాయి. ముగ్గుల పోటీల విజేతలకు నగదుతోపాటు పట్టు చీరలను సైతం పంపిణీ చేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహకంగా చీరలను అందజేశారు. రైతులకు మూగ జీవాల ప్రదర్శన అనంతరం నగదుతోపాటు బటలను పంపిణీ చేశారు. ప్రదర్శనలో పాల్గొన్న రైతులందరికీ బట్టలను అందజేశారు. సంక్రాంతి సంబరాలు మొత్తం జడ్పిటిసి ఉమేష్, తన సొంత ఖర్చులతో నిర్వహించడం కొసమెరుపు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్య క్షులు గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్‌మూర్తి, ఉప ఎంపిడిఓలు రెడ్డి గంగాధర్, పద్మ, ఏఓ రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి రంగనాథ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, అమృతవల్లి, కార్యదర్శిలు రాజు, మహేష్, మాజీ ఎంపిపిలు నరసింహప్ప, బసవరాజు, రమేష్, మంజునాథ్, షౌకతలి, శివలింగప్ప, రవికుమార్, శివన్న, మల్లేష్, గోవిందరాజు, హరీష్, భూతరాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల

గడిగి చెన్నప్ప సర్కిల్‌లోని క్లాక్ టవర్‌లో అగ్నిప్రమాదం.

బళ్ళారి జనవరి 14 ప్రభాతవార్త:

బళ్లారి నగరంలోని రాయల్ సర్కిల్‌లోని క్లాక్ టవర్ వద్ద జరిగిన సిద్ధరామయ్య జయంతి ఊరేగింపు సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు వెలిగించిన పటాకుల నుండి ఒక నిప్పురవ్వ ఒక టవర్ యొక్క రక్షణ కవచాన్ని (ఆకుపచ్చ చాప) తాకి మంటలు చెలరేగాయి. ఆ తర్వాత అది క్లాక్ టవర్ పైభాగానికి ప్రయాణించి పైభాగంలో ఉన్న గడియారం మంటల్లో చిక్కుకుంది. వార్త అందిన వెంటనే, అగ్నిమాపక దళం వచ్చి మంటలను ఆర్పివేసింది, ఒక వ్యక్తిని మాత్రమే కాపాడింది. ఎటువంటి ప్రాణ నష్టం లేదా నష్టం జరగలేదని తెలిసింది.

కన్నడ వ్యతిరేక జైన్ ఇంటర్నేషనల్ స్కూల్ లైసెన్స్ రద్దు చేయండి:

కరవే జిల్లా అధ్యక్షుడు హులుగప్ప వి.హెచ్. మాట్లాడుతున్న హులుగప్ప.

బళ్ళారి జనవరి 14 ప్రభాతవార్త:

బళ్లారి నగరంలోని కువెంపు నగర్‌లోని జైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కన్నడ భాషను పూర్తిగా విస్మరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, రాష్ట్రంలో కన్నడ భాషకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆదేశం ఉంది. ఈ పాఠశాలల్లో ఇంగ్లీషును ఉపయోగించడం ద్వారా కన్నడను విస్మరిస్తున్నారని ఆదేశం. మా ఫోరమ్ ప్రశ్నించినప్పుడు, వారు తమ తప్పును సరిదిద్దుకుంటామని మరియు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అహంకారంతో చెబుతున్నారు. కర్ణాటకలో కన్నడిగులు సార్వభౌమాధికారం కలిగి ఉన్నారని, కన్నడను పరిపాలనా భాషగా మరియు బోధనా మొదటి భాషగా తప్పకుండా ఉపయోగించాలని సామెత చెప్పినట్లుగా. బళ్లారి నగరంలోని అనేక కన్నడ వ్యతిరేక పాఠశాలల పక్షపాతాన్ని రద్దు చేయాలని కర్ణాటక రక్షణ వేదికే ప్రవీణ్ శెట్టి వర్గం జిల్లా అధ్యక్షుడు హులగప్ప సంబంధిత శాఖ అధికారులను కోరారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకటేష్, జిల్లా గౌరవాధ్యక్షుడు దురుగన్న హెచ్, జిల్లా కన్వీనర్ కంప్లి రమేష్, తాలూకా అధ్యక్షుడు వెంకటరమణ, హనుమేష్, మహదేవ, శంకరప్ప, హనుమేష్, లోకేష్, పవన్, వసీం, అక్బర్, పలువురు జన రక్షణ వేదిక కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KOLIMI TAYYABA (OLD NAME) W/O PENUKONDA SHAHID ALI, H.NO- 26-04-1165/12, RTC COLONY, HINDUPUR-515201, SRI SATYA SAI -DT, A.P CHANGING MY NAME FROM KOLIMI TAYYABA (OLD NAME) TO **KOLIMI TAYYEBA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **KOLIMI TAYYEBA** (NEW NAME) FOR ALL PURPOSES

CHANGE OF NAME

I, MIRAPAKAYALA NASIRBASHA (OLD NAME) S/O SYED NOORULLA SAB ,H.NO-1-1-1 , BRAHMANAPALLI515122, SOMANDEPALLI-M, SRI SATYA SAI -DT,A.P CHANGING MY NAME FROM **MIRAPAKAYALA NASIRBASHA** (OLD NAME) TO **SYED NASEER BASHA** (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED AS **SYED NASEER BASHA** (NEW NAME) FOR ALL PURPOSES

రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి) సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, భవనాల నిర్మాణం చేపడతామని చెప్పారు. వీటికి సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభమవు

పరిటాల వారి ఇంట ఘనంగా భోగి పండుగ

- భోగి మంటలు వేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ - పిల్లలకు నిర్వహించే భోగి పళ్ల వేడుకలో శ్రీరామ్ దంపతులు - కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషుల మధ్య సందడిగా సాగిన పండుగ - పిల్లల్ని ప్రత్యేకంగా ఆశీర్వదించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

బోగి మంటలు వేస్తున్న పరిటాల సునీత కుటుంబ సభ్యులు

బోగి పండ్లతో చిన్నారులను దీవిస్తున్న దృశ్యం

ముగ్గులను వేస్తున్న చిన్నారులు

రామగిరి, జనవరి 14 ప్రభాతవార్త

తెలుగువారి సాంప్రదా యలకు ప్రతీకగా నిలిచే భోగి పండుగ రామగిరి మండలం వెంకటాపురంలో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఈ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బుధవారం తెల్లవారుజామున వెంకటాపురం లోని నివాసం వద్ద కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి భోగి మంటలు వేశారు. పాత వస్తువుల్ని అందులో వేస్తూ మంచు కురిసే చలిలో భోగి మంటల వద్ద గడిపారు. ఆ తర్వాత భోగి పండుగ వేళ పిల్లలకు నిర్వహించే ఖిభోగి పళ్లఖి వేడుకను నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలసి చిన్నారులకు రేగు పళ్లతో పాటు చెరుకు గడలు, నాణేలు, అక్షింతలు, పూలు కలిపి పిల్లల తలపై పోశారు.

ఎమ్మెల్యే సునీత పిల్లలకు ఆశీస్సులు అందజేశారు. పరిటాల వారి ఇంట ఎంతో సందడిగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవి తాల్లో కొత్త వెలుగులు నింపాలని.. కొత్త ఆశలతో, విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటేనే సాంప్రదా యం అన్నారు. మన పెద్దలు అందించిన ఆ సంస్కృతి సాంప్రదాయలను చాలా మంది విస్మరిస్తున్నారని.. భోగిమంటలు, రేగి పళ్లు పోయడం, ఇంటి ముందు ముగ్గులు ఇలా ప్రతి ఒక్కదానికి ఒక ప్రత్యేకమైన కారణం, విశిష్టత ఉందన్నారు. వీటిని నేటి తరం కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ పండుగ గ్రామాల్లో కొత్త శోభ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ఇద్దరు నిందితులు అరెస్ట్

- రూ.7.50 లక్షల విలువ చేసే గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు, టాటా పికప్ గూడ్స్ వాహనం స్వాధీనం

మాట్లాడుతున్న ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి

స్వాధీనం చేసుకున్న గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు

పెద్దవడుగూరు, జనవరి 14 ప్రభాతవార్త

పెద్దవడుగూరులో గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు చోరీ చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏఎస్పి రోహిత్ కుమార్‌చౌదరి పేర్కొన్నారు. పెద్దవడుగూరు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వతేదీ రాత్రి పెద్దవడుగూరు గ్రామములో బాలచిన్న నెట్టికంటయ్య ఇంటి వద్ద ఉన్న గొర్రెలు దొంగతనం జరిగినట్లు బాధితుడు బాల చిన్న నెట్టికంటయ్య ఫిర్యాదు చేయ డం జరిగిందన్నారు. దీంతో పెద్దవడుగూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిందన్నారు. కేసు ఛేదింపులో భాగంగా పెద్దవడు గూరు సిఐ రామసుబ్బ య్య ఆధ్వర్యంలో ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది దర్యాప్తు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా రాబడిన సమాచారం మేరకు బుక్కరాయసముద్రం గ్రామ పరిసర ప్రాంతాల్లో బుధవారం దేరంగుల విజయ్, మొండి నాగార్జున అనే ఇరువురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 7.50 లక్షల రూపాయల విలువ చేసే 30 గొర్రెలు, 31 మేక లు, 12 పొట్టేళ్లతో పాటు టాటా పికప్ గూడ్స్ వాహనం స్వాధీనం చేసుకో వడం జరిగిందన్నారు. అరెస్ట్ అయిన వారిలో విజయ్‌కుమార్ ముఖ్యుడన్నారు. ఇతనిపై పలు పోలీస్‌స్టే షన్లలో దొంగతనం కేసులు నమోదయ్యాయన్నారు. నిందితుడు విజయ్ కుమా ర్ తో పాటు అతని స్నేహితులు కలసి పెద్దవ డుగూరు, ముది గుబ్బ, సింహాద్రిపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనం చేసిన గొర్రెలు, పొట్టేళ్ళు, మేకలను బుక్కరాయ సముద్రం పరిధిలోని విరుపాక్ష నగర్‌లో దాచి ఉంచా రన్నారు. కేసు ఛేదించి గొర్రెలు, పొట్టేళ్లు, మేకలను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పి తెలిపారు. ఈ కార్యక్ర మంలో పెద్దవడుగూరు సిఐ రామ సుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది రామక్రిష్ణ, మోహన్, ఓబులపతి, నబీరసూల్, షాషావలి, కిషోర్‌రాజు, మన్సూర్ ఇలాహి, దాదాకలందర్ పాల్గొన్నారు.

కమనీయంగా గోదాదేవి కళ్యాణం

గోవింద నామంతో మార్మోగిన ఆలయ ప్రాణంగం

కళ్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కుటుంబ సభ్యులు

కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

రాయదుర్గం జనవరి 14 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్న వెంకట రమణ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభ వంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చ కులు ఉదయము శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ పంచా మృతా భిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు అనంతరం ప్రాణంగాంలో ఏర్పాటు చేసిన కళ్యాణకట్టలో శ్రీ గోదాదేవి రంగ నాథ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ కాలవ శ్రీనివా సులు కుమార్తె అల్లుడు పూజలో కూ ర్చున్నారు అనంతరం కళ్యాణోత్సవ మహా మంగళ హారతి తీర్థ ప్రసాద విని యోగం భావించారు ఈ సందర్భంగా కళ్యాణో త్సవాన్ని హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈవో నరసిం హారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వచ్ఛ తాడిపత్రి మెడల్ అందుకున్న ఐటిఐ నారాయణస్వామి

- పరిసరాలను శుభ్రం చేసిన ఐటిఐ విద్యార్థులకు ప్రశంసల జల్లు

ఎమ్మెల్యే చేతుల మీదుగా మెడల్ అందుకుంటున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జనవరి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్ పరిసరాలను విద్యార్థులతో కలిసి శుభ్రం చేసిన వెంకటసాయి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చేతుల మీదుగా స్వచ్ఛ తాడిపత్రి మెడల్ అందుకున్నారు. జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామితో పాటు కళాశాల విద్యార్థులకు స్వచ్ఛ తాడిపత్రి మెడల్స్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్న ఆలోచనలను విద్యార్థుల్లో కలిగించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ నారాయణ స్వామిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసలు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే జె.సి వారికి సూచించారు.

పిఆర్సి కమిటీ వెంటనే నియమించాలి : ఏపీటీఎఫ్ డిమాండ్

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 14 ప్రభాతవార్త

ప్రభుత్వం ఉద్యోగులకు డిఏ అరియర్స్ ఇవ్వడం పట్ల సంతోషాన్ని తెలియజేస్తూ మిగిలిన బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని ఏపిటిఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో కాలం నుంచి ఎదురు చేస్తున్న పి.ఆర్.సి కమిటీని వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం తరపున డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం నిర్వహించి ఇటీవల ఎన్నికైన జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, ఎపిజిఎల్ఐ కార్యాలయం, జడ్పీ కార్యాలయం, ఎస్ఎస్ఎ కార్యాలయ అధికారులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కే.నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు దేశాయ్ నాగరాజు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, ఓబన్న, రామాంజనేయులు, రవి, సుభద్ర, రమేష్, రంగనాయకులు శేషపణిరాజు, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మి ప్రసాద్, జె.వెంకటేశులు, కే.వెంకటేశులు, అనిల్ కుమార్, బి.పురుషోత్తం, ఎన్.ఓబులేసు, కల్చరల్ కమిటీ కన్వీనర్ గురురాజ, జీవోల కమిటీ కన్వీనర్ బాలా ప్రసాద్, వివిధ మండల బాధ్యులు ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండుపల్లిలో ఎద్దులబండ్ల ప్రదర్శన

ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

పెద్దవడుగూరు, జనవరి 14 ప్రభాతవార్త

భోగిపండుగ సంధర్భంగా పెద్దవడుగూరు మండలం కొండుపల్లి గ్రామంలో బుధవారం ఎద్దులబండ్ల ప్రదర్శనను ఏపి రైతు సంఘంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయ కులు వై.సూర్యనారాయణరెడ్డి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకట రాముడుయాదవ్ మాట్లాడుతూ ఈ భోగిపండుగ నుండి అయిన రైతు సుభిక్షంగా ఉండాలని, రైతులు ధాన్యరాశులతో కళకళాడాలని, పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని, రైతులు ఖరీఫ్‌లో పండించిన పంటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు కనీసం 30 శాతం బోనస్‌తో ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల కొనుగోలు చేయాలన్నారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుస ంఘం తాడిపత్రి నియోజ కవర్గం అధ్యక్ష, కార్యదర్శులు ఆది నా రాయణ, ఓబిరెడ్డి, పోలా రంగస్వామి, అల్లాబకాష్, క్రిష్ణ మూర్తి, నరేష్, నాగరాజు, కార్తీక్, నాగభూషణం, వీరబాలయ్య, దస్తగిరప్ప, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథుడు

శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, జనవరి 14 ప్రభాతవార్త

ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకుని తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి బుధవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమా ర్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూ జలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జల పాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆల య కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

గెలుపొందినవారికి బహుమతులు అందజేస్తున్న సర్పంచు పార్వతి,క్లబ్ సభ్యులు

బుక్కరాయసముద్రం, జనవరి 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో బుదవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా గ్రామ సర్పంచు పార్వతి,సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న,గ్రామ పెద్దలు పొడరాళ్ళ రవీంద్ర, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మినారాయణ,పంచాయితీరాజ్ డి ఈ గురుమూర్తి రావు,క్లబ్‌అధ్యక్షులు నాగేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ క్రియేషన్ క్లబ్ గౌరవాధ్యక్షులు పి.సూర్యనారాయణరావుని ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో సంక్రాంతి పండుగ సాంప్రదాయాలను మర్చిపోకుండా ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ వారు ప్రతి సంవత్సరం భోగి పండుగరోజున ముగ్గుల పోటీనిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులపోటీలు,మెడికల్ క్యాంపులు,వేసవి కాలంలో క్రికెట్‌పోటీలు ప్రతిసంవత్సరం నిర్వహిస్తామన్నారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి ప్రభావతి, ద్వితీయ శ్రీదేవి, తృతీయ బహుమతుల తోపాటు 10 మందికి ప్రత్యేక బహు మతులు పోటీలో పాల్గొన్న వారందరికి కన్సలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌సభ్యులు ప్రభాకర్, శివకుమార్, రామ్మోహన్ ,శ్రీని వాస్‌మూర్తి, వీరభద్రయ్య, తోపా టు క్లబ్ సభ్యలందరు పాల్గొన్నారు.

తీగలు స్వాధీనం..నిందితుల అరెస్టు..!

చోరీచేసిన తీగలను, నిందితులను చూపుతున్న పోలీసులు

యాడికి(తాడిపత్రి), జనవరి 14, ప్రభాతవార్తః

యాడికి మండలం రాయల చెరువు, చందన, పెద్దపేట గ్రామాల పరిధిలో గత కొద్ది రోజులుగా రైతుల మోటార్ల కు అమర్చిన తీగల చోరీలకు సంబంధించి నిందితులను అరెస్టు చేసినట్లు బుధవారం సీఐ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో అరెస్టు చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న తీగల వివరాలను ఆయన విలేకరుల ఎదుట వెల్లడించారు. రాయల చెరువుకు చెందిన గణపర్తి గోపాల్ అనే రైతు మంగళవారం చేసిన ఫిర్యాదు మేరకు తాడిపత్రి ఎస్‌డీపీవో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టినట్లు, రాయలచెరు వులోని గుజరీ దుకాణం వద్ద కాపరు తీగలను విక్రయిస్తుండగా నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులు రమేష్, చెన్నమనాయుడు, కమలాకర్‌లతో పాటు గుజరీ దుకాణం యజ మాని మౌలాలిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రైతుల పొలా ల్లో ఉన్న బోరుబావులకు సంబంధించిన 500 మీటర్లు 6కేవీ తీగలను, 30 కిలోల కాపర్ తీగలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

టిఎన్ పల్లి క్రికెట్ టోర్నమెంట్‌ని టాస్ వేసి ప్రారంభించిన టీడీపీ యువనాయకులు దండే గంగశేఖర్

ఆటను ప్రారంభిస్తున్న గంగశేఖర్

నంబులపూలకుంట, జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని టిఎన్ పల్లి క్రికెట్ టోర్నమెం ట్‌ని నిర్వహిస్తుండగా ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి యువ నాయకుడు దండే గంగశేఖర్ టాస్ ఎ సి బుధవారం మ్యాచ్‌ను ప్రారంభించారు. ఇందుకు సంబంధించి క్రికెటలో విజేతగా నిలిచిన జట్టు రూ.20వేలు నగదు బహుమతి, రెండవ విజేతకు నగదు బహుమతిగా 10వేలు ఇవ్వనున్నట్లు ఆర్గనైజర్ రామక్రిష్ణ మరియు తేజ తెలియజేశారు. ఈ సందర్భంగా దండే గంగశేఖర్‌ని టిఎన్ పల్లి క్రికెటర్లు, యూత్ ఘనంగా సన్మా నించారు. దండే గంగశేఖర్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉత్సా హాన్ని ఇస్తాయని ఆహ్లా దకరమైన వాతావరణంలో క్రికెట్ జరుపుకోవాలని ఆయన తెలియజేశారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి ప్రతి దానికి ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా మలుచుకోవాలని సూచించారు.

గ్రామాలకు త్రీ ఫేజ్ కరెంట్ సరఫరా - ఎ,డి రంగనాయకులు

భూమిపూజ నిర్వహిస్తున్న విద్యుత్ ఏడి రంగనాయకులు,సిబ్బంది

ఆత్మకూరు జనవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్ పథకం కింద ఫీడర్లు విభజన చేపట్టి ,గ్రామాలకు నిరంతరంగా త్రీ ఫేజ్ విద్యుత్ అందించేందకు గ్రామాల్లో విద్యుత్ పనులు చేపట్టుతున్నామని విద్యుత్ ఎ,డి రంగనాయకులు తెలిపారు. బుధవారం ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా పి.యాలేరు గ్రామానికి నిరంతరం త్రీ ఫేజ్ విద్యుత్ పనులకు ఎ,డి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీఎస్ఎస్ పథకం కింద ఫీడర్లను విభజన చేసి,దీని ద్వారా విద్యుత్ నష్టాలు తగిస్తామని, వ్యవసాయ కనెక్షన్ల కోసం ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా ఇల్లుకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపా రు.ఈ పథకం పూర్తి అయితే రైతులకు మరింత మెరుగ్గా పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్ర మంలో ఏఈ దాసు, ఆర్డీఎస్ఎస్ అధికారి విశ్వనాథ్‌రెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ మైనుద్దీన్,విద్యుత్ సిబ్బంది పవన్, జానారెడ్డి, బొమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం సచివాలయం-2కు మార్పు

మండల తహశీల్దారు

నంబులపూలకుంట, జనవరి 14 ప్రభాతవార్త

నంబుల పూలకుంట తహశీల్దారు కార్యాలయం పలు మరమ్మత్తులు నిర్వహించనున్న దృష్ట్యా, దీనిని సచివాలయం -2కు మార్పు చేస్తున్నట్లు తహశీల్దారు దేవేంద్ర నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబందించిన ఉత్తర్వులు కలెక్టర్ కార్యాల యం నుంచి బుధవారం అందినట్లు ఆయన తెలియజేశారు. కావున ప్రజలు గమనించి గ్రామ/వార్డు సచివాలయంలో సేవలను కొనసాగించనున్నట్లు తెలిపారు.

పిపిపి విధానంతో పేద విద్యార్థులకు వైద్య విద్య భారం - వైసిపి నేతలు

పిపిపి జీవోలను భోగి మంటల్లో వేసి నిరసన

పిపిపి జీవోను భోగి మంటల్లో వేస్తున్న వైసిపి శ్రేణులు

అనంతపురం సిటి, జనవరి 14 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెబితే పేద విద్యార్థులకు వైద్య విద్య భారంగా మారుతుందని వైసిపి నేతలు పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతూ విడుదలైన జీవోలను జిల్లా వైసిపి కార్యాలయం వద్ద భోగి మంటల్లో వేసి కాల్చి వేసి నిరసనను వ్యక్తం చేశారు. వైసిపి నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీంలు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువచేయడంతోపాటు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వైసిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారన్నారు.

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతూ నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జీవోను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీవోప్రతులను భోగి మంటల్లో వేసి తమ నిరసనను వ్యక్తం చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి శివారెడ్డి, పిఏసి సభ్యులు మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వాస ంతి సాహిత్య, జిల్లా ప్రదాన కార్యదర్శిలు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, నాగన్న, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సైఫుల్లాబేగ్, అమర్‌నాథ్‌రె డ్డి, నరసింహులు, ఓబిరెడ్డిలతోపా టు పలువురు కార్పోరేటర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

మంత్రి పయ్యావుల కేశవ్, ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

మంత్రి పయ్యావుల కేశవ్

ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురము కలెక్టరేట్ జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగ భాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగాలని, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకో వాలని ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళి క, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ , ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో సంక్రాంతి పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజల ందరూ సహృద్భావ వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా భగవంతుని ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తున్నామని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి ప్రత్యేకపూజలు

శ్రీలక్ష్మీచెన్నకేశస్వామిని అలంకరించిన దృశ్యం

పెద్దవడుగూరు, జనవరి 14 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వ ఏకాదశి పర్వదినం, ధనుర్మాసం చివరి రోజు భోగి పండుగ సందర్భంగా స్వామి వారికి ఉదయం అర్చకులు పంచామృ తా భిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే విష్ణు సహస్ర నామ పారాయణం, భగవద్గీత పారాయణం పఠించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాత్రి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు

తనకల్లు, జనవరి 14 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు, ఉద్యోగులకు డిఏడిఆర్‌సి బకాయిలను ప్రభుత్వం చెల్లించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం తనకల్లు మండల కేంద్రంలోని కొక్కంటి క్రాస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు మురళీధర్‌రావు మాటాడుతూ తెలుగువారి పండుగల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన సంక్రాంతి రోజున గత ఆరు సంవత్సరాల క్రితం పెండింగ్‌లో ఉన్నటువంటి డిఏడిఆర్‌సి బకాయిలను చెల్లించినందుకు ఉద్యోగస్తుల తరఫున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు